రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 298 ఆదివారం16-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## బిర్సా ముండా ఆదివాసీ సాంస్కృతిక ఉద్యమ వీరుడు...


-అచ్చంపేట లో అంబరాన్ని అంటిన భగవాన్ బిర్సా ముండా 150 జయంతి ఉత్సవాలు
- ఆదివాసీ 9తెగల నడుమ జనజాతీయ గౌరవ్ దివాస్
- తన 20వ యేట బ్రిటిష్షు కు ఎదురొడ్డి,బ్రిటిష్ విషప్రయోగానికి ప్రాణాలు అర్పించిన ఆదివాసి సాంస్కృతిక వీరుడు బిర్సా ముండా.
-జైపాల్ సింగ్ ముండా రాజ్యాంగం లో పొందు పరిచిన ఐదవ ఆరవ షెడ్యూల్ భూభాగం లో రక్షణ చట్టాలు అమలు చేయాలి
- ఆదివాసీ 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ

బిర్సా ముండా ఆదివాసి అస్తిత్వ మనుగడ కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసి తన 20 సంవత్సరాల వయస్సు లో పోరాడి మరణించిన గొప్ప ఆదివాసి సాంస్కృతిక ఉద్యమ యోధుడు అని ఆదివాసీ 9 తెగల చైర్మన్ చుంచు రామకృష్ణ అన్నారు బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా అచ్చంపేటలో జరిగిన జాతీయ జన జాతీయ గౌరవ్ దివాస్ వేదిక పై మాట్లాడారు, ముందుగా తొమ్మిది తెగల ఆదివాసీలు అచ్చంపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐక్యం అయ్యారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అంబేద్కర్ విగ్రహం నుండి పటేల్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా చుంచు రామకృష్ణ మాట్లాడుతూ

2




## జూబ్లీహిల్స్‌లో ఘన విజయం వేళ రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా, కీలక నేతలు ఢిల్లీ వెళ్లి ఆ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా సీఎం రేవంత్ రెడ్డి బృందం కలిసింది.నవీన్‌యాదవ్‌ను అభినందించిన రాహుల్ గాంధీ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందంతో పాటు ఢిల్లీ వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్‌ను రాహుల్‌కు రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. ఉపఎన్నికలో పార్టీ విజయంపై నేతలకు అభినందనలు తెలిపిన రాహుల్ నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కష్టపడిన ప్రతిఒక్కరిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల

మిగతా 2లో

## '5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే- లేకుంటే పరువు నష్టం దావా వేస్తా



2

## జన జాతీయ గౌరవ్ దివస్ లో పాల్గొన్న ఎన్ సి ఎస్టీ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్...





తొలి సమయం మహబూబాబాద్ నవంబర్15: హైదరాబాద్ లోని అబిడ్స్ డాక్ సదన్ లో జన జాతీయ దివాస్ సందర్బంగా భారత ప్రభుత్వ కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ తపాలా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన నిత్యాలు మరియు తెలంగాణ గిరిజన సంగీత వాయిద్యాలు ప్రత్యేక సంభాషణ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం లో ఎన్సీఎస్టీ సభ్యులు జటో హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు


## గత ఆరు దశాబ్దాల్లో గిరిజనులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు



వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా

మిగతా 2లో

## అలాంటి దేశాలకు భద్రతా మండలిలో పదవులొద్దు




: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు.ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల

మిగతా 2లో

# బిర్సా ముండా ఆదివాసీ సాంస్కృతిక ఉద్యమ వీరుడు...

**-అచ్చంపేట లో అంబరాన్ని అంటిన భగవాన్ బిర్సా ముండా 150 జయంతి ఉత్సవాలు**

**- ఆదివాసీ 9తెగల నడుమ జనజాతీయ గౌరవ్ దివాస్**

**- తన 20వ యేట బ్రిటిష్ను కు ఎదురొడ్డి,బ్రిటిష్ విషప్రయోగానికి ప్రాణాలు అర్పించిన ఆదివాసి సాంస్కృతిక వీరుడు బిర్సా ముండా.**

**-జైపాల్ సింగ్ ముండా రాజ్యాంగం లో పొందు పరిచిన ఐదవ ఆరవ షెడ్యూల్ భూభాగం లో రక్షణ చట్టాలు అమలు చేయాలి**

**- ఆదివాసీ 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు**





**తొలి సమయం మహబూబ్నగర్ /అచ్చం పేట నవంబర్ 15 :** ఆదివాసి ఉద్యమ దీరుడు బిర్సా ముండా స్ఫూర్తితోనే అచ్చంపేటలో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నమని అన్నారు బిర్సా ముండా ఆదివాసి జాతుల అస్తిత్వం కోసం బ్రిటిష్ కు ఎదురెడ్డి తన 20వ యేటనే ప్రాణాలు అర్పించిన యోధుడు అన్నారు, బ్రిటిష్ వారు బంధించి జైల్లో పెట్టారు కాని మళ్లీ బయటకు వస్తే బిర్సా ముండా ఉద్యమాలు చేస్తారని బయపడి అతనిపై దారుణంగా విష ప్రయోగం చేసి చంపేశారు అన్నారు.. పోరాటాల ఫలితంగా జైపాల్ సింగ్ ముండా గారు రాజ్యాంగం లో ఆదివాసీ రక్షణలో భాగంగానే 5,6,షెడ్యూల్ లను ఏర్పాటు చేశారన్నారు. ఆ చట్టాలు నీరుగారి పోతున్నాయి అని ఆవేదన పడ్డారు, తిరిగి ఐదవ షెడ్యూల్ లో 9 తెగల ఆదివాసీల రక్షణ కోసం చట్టాలను అమలు చేయాలని, చట్టబద్ధతలేని ఆదివాసీలు 5వ షెడ్యూల్ లో కొన సాగుతున్నారన్నారు, ఐదవ ఆరవ షెడ్యూల్ లోని చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేసారు.. బిర్సా ముండా 150 వ జయంతిని మరియు జన జాతీయ ఆదివాసి దివాస్ సందర్భంగా అచ్చంపేటలో 9 తెగల ఆదివాసీలను చెంచుల ఆధ్వర్యంలో సభ జరుపుకుంటున్నామని అన్నారు.

# గత ఆరు దశాబ్దాల్లో గిరిజనలను గాలికి వదిలేసిన కాంగ్రెస్

మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు' అని ప్రధాని మోదీ అన్నారు.'గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్‌లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి–అహ్మదాబాద్ మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.అలాగే సూరత్‌లో స్థిరపడిన బిహారీలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మోదీ, రాహుల్ గాంధీపై విరుచుకుపడ్డారు. కులతత్వ విషాన్ని చిమ్మే వారిని, ముస్లిం లీగ్–మావోయిస్టు భావజాలం కలిగిన వారిని బిహార్ ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. దశాబ్దికాలంగా వరుస ఓటములపై ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పనిచేసిన జాతీయ నాయకులు కూడా ఆ పార్టీ నేత (రాహుల్ గాంధీ) చేసిన విన్యాసాలతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని విమర్శించారు. మిత్రపక్షాలకు, కార్యకర్తలకు కూడా పరాజయం గురించి వివరించే పరిస్థితిలో ఆ పార్టీ లేదని ఎద్దేవా చేశారు. ఈవీఎంలు, ఎన్నికల సంఘం, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిందించే సులభ మార్గం కనుగొందని ఆరోపించారు.బిహార్‌లో సుపరిపాలన, సామాజిక న్యాయం, అభివృద్ధి గెలిచాయి :

# అలాంటి దేశాలకు భద్రతా మండలిలో పదవులొదు

సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు.

ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి

"ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు.

మండలి పనితీరుకు అది గీటురాయిగా మారాలి

"భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# ఏ ఒక్క దేశంపై జీ20 ఆధారపడదు- ట్రంప్ రాకపోయినా జరుగుతుంది: దక్షిణాఫ్రికా

2025 జీ20 జోహానెస్‌బర్గ్ సమ్మిట్‌కు అమెరికా దూరంగా ఉండటం అంతర్జాతీయ వేదికపై గణనీయమైన ప్రభావం చూపుతుందని దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ అన్నారు. తన దేశం ఆతిథ్యమివ్వబోతున్న ఈ కీలక సమావేశానికి అమెరికా రావడం లేదన్న విషయంపై స్పందించిన ఆయన, 2008 ఆర్థిక సంక్షోభం సమయంలో జీ20 ఏర్పాటులో అమెరికా కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు.

'ప్రభావం ఉంటుందనేది వాస్తవం'

'ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశం అమెరికా. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2008 గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ సమయంలో మొదటి జీ20 సమ్మిట్‌ను వాషింగ్టన్‌లో నిర్వహించడంలో అమెరికా ప్రధాన శక్తిగా వ్యవహరించింది. ఉత్తర–దక్షిణ దేశాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆ దేశం కీలకపాత్ర పోషించింది. ఇప్పుడు ఆ దేశం చివరి సమ్మిట్‌కు దూరంగా ఉండటం దురదృష్టకరం' అని సూక్లాల్ అన్నారు.అయితే అమెరికా లేకున్నా మిగతా జీ20 దేశాలు దక్షిణాఫ్రికా ప్రాధాన్యతల్ని బలంగా మద్దతు ఇస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. 'జీ20 ఇక ఏ ఒక్క దేశంపై ఆధారపడే వేదిక కాదు. దానికి సొంత శక్తి, సొంత ప్రయోజనం ఏర్పడింది. అమెరికా హాజరు కాకపోయినా, జీ20 ఒక శక్తివంతమైన అంతర్జాతీయ వేదికగానే కొనసాగుతుంది' అని ఆయన పేర్కొన్నారు.

ట్రంప్ ఆరోపణలు

జీ20 సమ్మిట్ నుంచి అమెరికా దూరంగా ఉంటుందని నవంబర్ 7న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దక్షిణాఫ్రికాలో ఆఫ్రికానర్లపై హింస, భూస్వాధీనం జరుగుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఇలాంటి మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నంత వరకు ఏ అమెరికా ప్రభుత్వ అధికారి కూడా జీ20కి హాజరు కారని ట్రూత్ సోషల్‌లో ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ట్రంప్ 2026 జీ20 సమ్మిట్‌ను అమెరికాలోని మియామిలో నిర్వహిస్తానని కూడా ప్రకటించారు.

వైట్ హౌస్ ముందే సూచన

ఇప్పటికే ఈ ఏడాది మే నెలలోనే వైట్ హౌస్ ఫెడరల్ ఏజెన్సీలకు దక్షిణాఫ్రికా జీ20 సమ్మిట్‌కు సంబంధించిన అన్ని పనులను నిలిపివేయాలని ఆదేశించినట్లు ది హిల్ మీడియా నివేదించింది. ఆ సమయంలోనే అమెరికా ఈ సమావేశానికి హాజరుకాదని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.

మరోవైపు, జీ20 సమ్మిట్ గ్లోబల్ వేదికపై ఆఫ్రికా ఖండ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం ఇదేనని సూక్లాల్ వ్యాఖ్యానించారు. మొదటిసారిగా ఆఫ్రికా దేశం జీ%-%20 సదస్సుకు ఆతిథ్యమిస్తోందని, దక్షిణాఫ్రికా ఒక్కటే ఆఫ్రికా ఖండం నుంచి జీ%-%20 సభ్యదేశమని ఆయన గుర్తుచేశారు. 2023లో భారత అధ్యక్షతలో ఆఫ్రికన్ యూనియన్ పూర్తి సభ్యత్వం పొందడం ఈ సదస్సు ప్రాధాన్యాన్ని మరింత పెంచిందన్నారు. "ఇది కేవలం దక్షిణాఫ్రికా విషయం మాత్రమే కాదు. మొత్తం ఆఫ్రికా ఖండం నాయకత్వ సామర్థ్యాన్ని ప్రపంచం గుర్తించే వేళ ఇది. మా నాయకత్వం గ్లోబల్ వేదికపై ఎంత దృఢంగా ఉందో ఈ సదస్సు చూపిస్తుంది" అని సూక్లాల్ తెలిపారు. దక్షిణాఫ్రికా ఈ ఏడాది సాలిడారిటీ, ఈక్వాలిటీ, సస్టైనబిలిటీ అనే థీమ్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రపంచం విభజన దిశగా సాగుతున్న వేళ సమానత్వం, పరస్పర సహకారం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.పేద దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రాధాన్యాలు నిర్ణయించామని చెప్పారు. "అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అసమానత పెరుగుతోంది. ఇన్‌క్లూజివ్ ఎకానమీ, ఉపాధి సృష్టి, పరిశ్రమీకరణ ఇవన్నీ గ్లోబల్ సౌత్‌కు అత్యంత కీలకం" అని వివరించారు. పేద దేశాల్లో ఆహార భద్రత కీలక సమస్యగా మారిందని, దానిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.

ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, డేటా గవర్నెన్స్ వంటి అంశాలు కూడా అజెండాలో ఉన్నాయని చెప్పారు. ఆఫ్రికా దేశాల్లో ఋణభారం పెరుగుతుండటంతో డెట్ సస్టైనబిలిటీపై కూడా దేశాలు చర్చించనున్నాయని వెల్లడించారు. "ఈ అంశాలన్నింటిపై ఇప్పటికే సానుకూల పురోగతి కనిపిస్తోంది. నాయకులు చర్చించిన తర్వాత ముఖ్య అంశాలపై ఏకాభిప్రాయం రావాలని ఆశిస్తున్నాం" అని ఆయన చెప్పారు. ఈ నెలలో దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ%-%20 లీడర్స్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.

# జూబ్లీహిల్స్‌లో ఘన విజయం వేళ రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

ఛైర్మన్లు కష్టపడిన విధానాన్ని రాహుల్‌కు సీఎం రేవంత్ వివరించినట్లు తెలుస్తోంది.

అనంతరం వారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయానికి కష్టపడిన నాయకులను రాహుల్ గాంధీ అభినందించారు.కాంగ్రెస్ నెక్స్ట్ టార్గెట్ స్థానిక ఎన్నికలు : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ నెక్స్ట్ టార్గెట్ స్థానిక సంస్థల ఎన్నికలపై పెట్టినట్లుగా తెలుస్తోంది. ఈ ఉత్సాహంతోనే రాబోయే స్థానిక ఎన్నికల్లో ముందుకు పోవాలని ఆ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సూచించిన విషయం విధితమే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా భావించాయి.

నవీన్ యాదవ్ విజయం వెనుక రేవంత్ వ్యూహం : జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ ఘనవిజయం హస్తం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని చెప్పవచ్చు. ఊహించిన స్థాయిలో మెజారిటీ లభించడం పార్టీలోనూ చర్చనీయాంశమైంది. ఈ ఘనవిజయం వెనక సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మక ప్రణాళిక ఎంతో పనిచేసిందనేది రాజకీయ విశ్లేషకుల మాట. ఆయన ఎత్తుగడలతోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది.

మైనార్టీల అసంతృప్తికి బ్రేక్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో క్యాడర్ లేదనే వాస్తవాన్ని రేవంత్ రెడ్డి ముందే గ్రహించారు. అందుకు అనుగుణంగా పావులు కదిపారు. గతంలో పోటీ చేసిన అజారుద్దీన్‌ను పోటీకి నిలిపినట్లయితే చెమటోడ్చాలన్న అంచనాకు ఆయన వచ్చారు. అజారుద్దీన్‌ను బరిలోకి దింపితే మైనార్టీ ఓట్లు వచ్చినప్పటికీ బీజేపీ చీలిక తెస్తే ఇబ్బంది అవుతోందని ముందే గ్రహించారు. తదనుగుణంగానే అధిష్ఠానాన్ని ఒప్పించి ఆయన్ను ఎమ్మెల్సీగా నియమిస్తూ కేబినెట్‌లో తీర్మానాన్ని చేశారు. కానీ గవర్నర్ ఆమోదం లభించకపోవటంతో మైనార్టీల్లో అసంతృప్తిని గ్రహించిన రేవంత్‌రెడ్డి పోలింగ్‌కు కొద్ది రోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవిని కట్టబెట్టారు.వ్యూహాత్మకంగా అభ్యర్థి ఎంపిక : అటు పార్టీ అభ్యర్థిగా యువకుడు, స్థానికంగా అంగ, అర్థబలం పుష్కలంగా ఉన్న నవీన్ యాదవ్‌ను ప్రకటించేలా కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించి మెప్పించారు. మైనార్టీ ఓట్ల ప్రాధాన్యత, ఎంఐఎంకున్న పట్టును దృష్టిలో ఉంచుకుని నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. నవీన్ యాదవ్ రాజకీయ జీవితం ఎంఐఎంలోనే ప్రారంభమైంది. ఇలా అభ్యర్థి ఎంపికలో జాగ్రత్తపడిన రేవంత్ రెడ్డి ప్రచారంలోనూ తనదైన శైలి ప్రదర్శించారు.

# '5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే- లేకుంటే పరువు నష్టం దావా వేస్తా'

ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిందన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

"మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1–5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతాను."

– డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

బీబీసీ తప్పుగా ఎడిట్ చేసిన క్లిప్‌ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు.

ఇంతకీ ఏమిటీ వివాదం?

ట్రంప్ 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్ లైక్ హెల్' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్ ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది.

చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్‌ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవి, న్యూస్ చీఫ్ డెబోరా టర్నెస్ రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్‌హౌస్‌కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది.

దీనితో ట్రంప్‌నకు చిర్రెత్తుకు వచ్చింది. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.

చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయ్

ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1–5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

# 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవికి 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

**నిన్న ఫ్రాన్స్ నుంచి వచ్చిన ఇమ్మడి రవి**

**కూకట్‌పల్లిలోని అతని ఫ్లాట్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**నాంపల్లి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**



దేశవ్యాప్తంగా విడుదలైన సినిమాలను, ఓటీటీ కంటెంట్లను గంటల్లోనే పైరసీ చేసి విడుదల చేస్తున్న 'ఐ–బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవికి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు రెండు వారాల రిమాండ్ విధించింది. కూకట్‌పల్లిలోని ఒక ఫ్లాట్‌లో ఉండగా సైబర్ క్రైమ్ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఇమ్మడి రవిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.ఇమ్మడి రవి నిన్ననే ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా ఫ్లాట్‌లో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐ–బొమ్మ నిర్వహిస్తున్నాడు. అతడి స్వస్థలం విశాఖపట్నం. అతడి ఫ్లాట్ నుంచి పెద్ద మొత్తంలో హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, సినిమాలకు సంబంధించిన హెచ్‌డీ ప్రింట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్‌లోడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న కొన్ని సినిమాల కంటెంట్‌ను హోల్డ్ చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొలి సమయం పాలకుర్తి నవంబర్ 15పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన గార్డెన్ లో ముత్తారం గ్రామ మాజీ ఎంపీటీసీ మానస భాస్కర్ చెల్లి వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..

ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని వరుడు%-%వధువులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని, వారి జీవితాల్లో సువర్ణయుగం మొదలుకావాలని ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆశీర్వదించారు..

## జూబ్లీహిల్స్ ఓటర్ల చరిత్రాత్మక తీర్పు.

## పెబ్బేర్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎండి ఆరిఫ్.



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 15 ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి గారు చెపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు బ్రహ్మరథంపడుతున్నారన్నారని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఆరీఫ్ ఒక ప్రకటనలో అన్నారు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి నవీన్ యాదవ్ అన్నా గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా మాట్లడుతు హైదరాబాద్ సుస్తీరా అభివృద్ధి కోసం క్రుషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికిప్రజలుమద్దతుతెలిపరని జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్తి నవీన్ యాదవ్ గారిని గెలిపించడం ద్వార తమ ప్రాంతంలో మెరుగైన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమలను ఆశించవచ్చని అయన పెర్కొన్నరు,నవీన్ యాదవ్అన్నగారినాయకత్వములో నియోజకవర్గంలో కోత్త పుంతలు తొక్కుతుందని ప్రజలఅవసరాలుతీరుతాయని దీమ వ్యక్తం చేసారు, ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వానికి నిదర్శనమని అని చెప్పడం జరిగింది రాబోయో రోజుల్లో ఇంకా అనేక సంక్షేమ పథకాల ద్వార ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలుపడం జరిగింది, 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి గారే ఉంటారని చెప్పారు

## ఎస్ ఎస్ సి విద్యార్థులు


## 20500 ఆర్థిక సహాయం



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 15పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన సాయికుమార్ భార్య సుమలతకు, అనారోగ్యం బారినపడినందునసాయికుమార్ పదవ తరగతి మిత్రులు, హెల్పింగ్హాండ్స్అసోసియేషన్ స్థాపించి, తద్వారాసుమలతకు శనివారం రోజు ఆర్థికసహాయం 20500 ₹ వారి స్వగృహానికి వెళ్లి అందజేయడం జరిగింది పాల్గొన్న సహదేవ్ గిరిబాబు సాయికుమార్ పాల్గొన్నారు

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి.

## జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 15. స్థానిక ఇల్లందు కోర్ట్ ఏరియాలో గల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణ నందు శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ కక్షిదారులు పంతాలకు పోకుండా రాజీ పడతగిన పోలీస్ కేసులు, మనోవర్తి, గృహహింస , చెక్ బౌన్స్ , సివిల్ కేసులు రాజీ చేసుకోవాలని తద్వారా ఎంతో విలువైన కాలాన్ని డబ్బు వృధా కాకుండా ఆదా చేసుకోవచ్చు అని లోక్ అదాలత్ రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లేనని పై కోర్టుకు వెళ్లి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని తెలిపినారు. కనుక కక్షిదారులు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈరోజు జరిగిన లోక్ అదాలత్ లో 324 కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె .ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి కీర్తి కార్తీక్ , న్యాయవాదులు .దంతాల ఆనంద్, పి .బాలకృష్ణ, పి .అనిల్ కుమార్, బి రవి కుమార్ నాయక్ ఏ .భరత్ తదితరులు పాల్గొన్నారు

# మత్స్య కార్మిక సంఘం

# రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

తొలి సమయం పెబ్బేరు నవంబర్ 15

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు లోని మత్యపారి శ్రామిక సహకార సంఘం భవనం దగ్గర శనివారంరోజుకరీంనగర్లో జరుగు మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం నాల్గవ రాష్ట్రమహాసభలనుజయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా టిఎంకెఎంకెఎస్ జిల్లా అధ్యక్షులు గొడుగు బాలయ్య మాట్లాడుతూ మత్స్యకారులుఎదుర్కొంటున్నసమస్యలపైరాష్ట్రమహాసభలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం తగు నిర్ణయాలు రాష్ట్ర కమిటీ తీసుకుంటుందని అందుకు అనుగుణంగా నవంబర్ 25న జరిగేబహిరంగసభనుజయప్రదం చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వర్షాకాలం పూర్తి అయిపోయిన కూడా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేయలేదు అటు నగదు బదిలీ కూడాచేయలేదు దాంతోరాష్ట్రప్రభుత్వంమత్స్యకారులను విస్మరించినట్లు అయింది చెరువులలో చేప పిల్లలు వదిలే సమయం కూడా అయిపోయింది కావున ప్రభుత్వం ప్రతి మత్స్య సొసైటీకి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము పోస్టర్ విడుదల చేసిన కార్యక్రమంలో




మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు గొడుగు బాలయ్య, సంఘం గౌరవాధ్యక్షులు మేకల ఆంజనేయులు, నాయకులు సి.కురుమూర్తి, సి. భీముడు, కె. ఆనందు, జి. ఎల్లయ్య, సి. మహేష్, ఎస్. మనోహర్, పి. లక్ష్మయ్య, జి. పెద్దదానయ్య, కె. ఎల్లయ్య, మొగిలి, జి. భాను, ఎస్. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జనజాతి గౌరవ దివస్ సందర్భంగా భగవాన్

# బిర్సా ముండా 150వ జయంతి

### ఏబీవీపీ పెబ్బేరు శాఖ ఘనంగా నిర్వహణ

తొలి సమయం పెబ్బేరు నవంబర్ 15

పెబ్బేరు మండలం జనజాతి గౌరవ దివస్ సందర్భంగా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ ) పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్మాట్లాడుతూ“భగవాన్ బిర్సా ముండా గారు క్రైస్తవ మతమార్పిడుల మాయకు, బ్రిటీష్ దోపిడీ పాలనకు గిరిజన ప్రాంతాల నుంచే తొలి కిరణంలా ఎదురు నిలిచిన మహావీరుడు. ఆయన చూపిన జల%-%జంగిల్%-%జమీన్ తత్వం నేటి భారత సమాజానికే కాదు, పర్యావరణ పరిరక్షణకు కూడా ఒక దీపస్తంభం” అని అన్నారు.

“మతమార్పిడుల కుట్రలు, భూముల దోపిడీ, సంస్కృతిని చెరిపివేయాలనే ప్రయత్నాలకు బిర్సా ముండా గారు గట్టి ప్రతిఘటన చూపించారు. 25 ఏళ్ల చిన్న వయస్సులోనే ‘ఉల్గులన్’ ఉద్యమంతో బ్రిటీష్ ప్రభుత్వాన్ని వరుసగా వెనకడుగు వేయించారు. ఆయన బోధనలు నేడు ప్రతి విద్యార్థికి, ప్రతి యువకుడికి స్ఫూర్తి”అనిపేర్కొన్నారు. ఎక్కువ కాలంగా ఆదివాసీ




జనజాతుల పై జరిగిన అన్యాయాలను గుర్తు చేస్తూ, వారి హక్కులు, సంస్కృతి, భూమిని రక్షించే దిశగా ప్రభుత్వం మరింత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భగవాన్ బిర్సా ముండా చూపించిన మార్గం ప్రకారం, యువత దేశ నిర్మాణంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ప్రథమ మంత్రి నరేంద్ర మోదీ గారి నిర్ణయంతో 2021 నుండి నవంబర్ 15ను ‘జనజాతి గౌరవ దివస్’గా ప్రకటించడం గిరిజన సమాజం గౌరవాన్ని మరింతపెంచిందనినాయకులు అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులకు బిర్సా ముండా బోధనలు, ఆయన చరిత్ర, ఆయనచేసినత్యాగాలు వివరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శివ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమాజంలో అంతరాలు ఉన్నంతవరకు

# ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుంది

### ఎమ్మెల్సీ సత్యం

తొలి సమయం పెబ్బేరు నవంబర్ 15

సమాజంలో అంతరాలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఖమ్మం లో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల ప్రచార జాత శనివారం మధ్యాహ్నం పెబ్బేరుకి చేరుకొంది. సిపిఐ పెబ్బేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి బస్సు జాతకు ఘనస్వాగతం పలికారు. అనంతరం సుభాష్ చౌరస్తాలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ బిజెపి దేశ సంపదను ఆదాని అంబానీలకు కట్టబెడుతూ సమాజంలో ఆర్థిక సమాన తలనుమరింతపెంచుతుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజా సమస్యల ంంచిప్రజలదృష్టిమళ్లిస్తుందన్నారు. మతపరమైన చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందుతుందని దీనికి




వ్యతిరేకంగాపోరాడుతామన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే వందేళ్ళ ముగింపు ఉత్సవాల్లో పార్టీ శ్రేణులు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసులు,పెద్ద మొగులయ్య, శాంతమూర్తి, రిక్షా రాములు, చంద్రయ్య, రాములు, గోవిందు, బాలస్వామి, రవి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# కోతులు, కుక్కలు, పందుల బెడద నివారించాలి- సిపీఎం.

తొలి సమయం, ఇల్లందునవంబర్, 15.స్థానిక ఏలూరి భవన్ లో జరిగిన సభలో సీపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఏ జే రమేష్ పాల్గొని మాట్లాడుతూ, ఇల్లందు మున్సిపాలిటీ,మరియు మండల వ్యాప్తంగా కోతులు, కుక్కలు విపరీతంగా పెరగడం వల్ల రోడ్డు పోయే పాదచారులు పిల్లలు వృద్ధులు కోతులు కుక్కల దాడుల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. అంతే కాక పంటలను కోతులు, పందులు ధ్వంసం చేసి రైతాంగాన్ని కోలుకోకుండా చేస్తూన్నాయని అన్నారు. పందులు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో దోమలు పెరిగి, చెట్లు కూడా పెరిగి ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. ప్రభుత్వం




తక్షణం కోతులు కుక్కలు పందుల బెడద నివారించాలి అని అన్నారు. ఆలేటి సంధ్య అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసిన బేతోలు గ్రామ ప్రజలు

## అమృత్ 2.0 మంచినీటి పథకం పేరుతో మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డుకు సంబంధించిన సిసి రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వుతున్న కాంట్రాక్ట్ దుర్వినియోగం పై విచారణ గురించి





తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 15:మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా మంచి నీటి శాశ్వత పరిష్కారం కోసం 2500 వేల మీటర్స్ తో 30 లక్షల రూపాయల అంచనా తో ప్రతి ఇంటింటికి నల్లతో పాటు 24/7 వాటర్ సప్లై చేసే పథకం ద్వారా పైలెట్ ప్రాజెక్టు కింద బేతోలు గ్రామంలో పైప్ లైన్ పనులు ప్రారంభించి సుమారు నాలుగు నెలల నుండి జరుగుతున్నవని. పైప్ లైన్ పనులు కొరకు జెసిబి ద్వారా గుంతలు తొవ్విస్తున్న కాంట్రాక్ట్ ఇష్ట రాజ్యాంగ సీసీ రోడ్లను తొలగించుకుంటూ రోడ్లను డ్యామేజ్ చేస్తు గ్రామంలో నల్ల నీరు వచ్చే పైపులు లైన్ పగలగొట్టి ప్రజలకు ఇబ్బందులు ఇబ్బందులు కల్పిస్తున్న కూడా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టుకు సహకరిస్తున్నారని . అధికారులు అలాగే
పైప్ లైన్ ను తన ఇష్టం వచ్చినట్టు తోవ్వుతున్నాడని. నాణ్యత జరగడం లేదని ఇష్ట రాజ్యాంగ కాంట్రాక్టు అమృత్ 2.0 పథకం పైప్ లైన్ పనులు నాలుగు నెలల నుండి పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నాడని సదరు కాంట్రాక్టర్ ప్రజల ప్రాపర్టీ ని ధ్వంసం చేసి రోడ్లను డ్యామేజ్ చేస్తున్న తనపై విచారణ జరిపించి చర్యలు తీసుకొని అమృత్ 2.0 పథకం పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు సహకరించాలని కోరుచున్నామని.
బేతోల్ గ్రామ ప్రజలు
గద్దపాటి సంతోష్. షేక్ ఖాదర్ బాబా. పాల్వాయి సుధాకర్. ఏర్పుల రాజు. ఆదిముల్ల హుస్సేన్ గద్దపాటి వేణు కుమార్. జినుక ఎల్లయ్య. షేక్ జావిద్. సుధన బోయిన వెంకన్న. షేక్ అఫ్రిద్. గుండెపలి నవీన్. ఏర్పుల ప్రశాంత్.

## ఇల్లందు ఎం ఈ ఓ ఉమా శంకర్ పై దాడి హేయమైన చర్య

## తెలంగాణ ఎమ్మార్పీఎస్, యువసేన ,జిల్లా అధ్యక్షులు.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 15.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం విద్యాశాఖ అధికారి అయినా, సీనియర్ ఉపాధ్యాయులు ఉమాశంకర్ పై అదే స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయుడు దాడి చేసి, గాయపరచడం చాలా బాధాకరం, తోటి సహచర ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి ఉమాశంకర్ పై దాడి హేయమైన చర్యలు తెలంగాణ ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుంది,
ఎం ఈ ఓ పై దాడి చేసిన సహచర ఉపాధ్యాయుడు గతంలో కూడా తోటి ఉపాధ్యాయులపై, మహిళా ఉపాధ్యాయులపై, దాడి చేయడంతో పాటు మరియు విద్యార్థుల పట్ల అనుచిత ప్రవర్తన కలిగినట్లు ఆరోపణలు ఉన్నవి,
విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన, ఉపాధ్యాయులు ఇలా తోటి ఉపాధ్యాయుల పైనే దాడులు చేసి, ఎంఈఓ ని గాయపరచడం చాలా దారుణమైన చర్య, ఎంఈఓ పై దాడి చేసిన సదరు ఉపాధ్యాయుడు పై జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యాశాఖ అధికారి , ఇల్లందు పోలీసు శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## ఇల్లందు మున్సిపల్ కార్మికుడు చొప్పరి సంపత్ మృతి

## నివాళ్ళు అర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 15.ఏఐటీయూసీ మాజీ హమాలీ కార్మికుడు చొప్పరి సంపత్ అకాల మరణానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య సంతాపాన్ని ,సానుభూతిని తెలియజేస్తూ ఆయన పార్ధవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. గత 15 సంవత్సరాలుగా ఇల్లందు మున్సిపాలిటీలో వాటర్ సప్లై విభాగంలోని ,లీకేజీ విభాగంలో పనిచేస్తున్నాడు .వారం రోజుల క్రితం అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యి మృతి చెందడం జరిగింది. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు. పెద్ద కూతురు కు వివాహం అయింది. కొడుకు ఏ టు జెడ్ సెల్ పాయింట్ లో పనిచేస్తున్నాడు. మృతుడి కుటుంబాన్ని మున్సిపల్ అధికారులు ఆదుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో హమాలీ రాష్ట్ర నాయకులు భైరవైన సదానందం,సిపిఐ సీనియర్ నాయకులు మారబోయిన గట్టయ్య, సౌడబోయిన రామ్మూర్తి, పెండెల వీరన్న, రాయి గాంధీ, గూళ్ళ బిక్షపతి,కుమార్ ,వెంకటేశ్వర్లు, శ్రీను తదితరహమాలి కార్మికులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం పోరాటం- ఎమ్మెల్సీ సత్యం.

తొలి సమయం, వనపర్తినవంబర్, 15. ఆర్థిక అసమానతలు అంతరాలు లేని సమాజం కోసం సిపిఐ పోరాడుతోందని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహా అన్నారు. ఖమ్మం లో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల ప్రచార జాత వనపర్తికి చేరుకొంది. సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు ఆధ్వర్యంలోసిపిఐ ఆఫీస్ నుంచి పాలిటెక్నిక్ వరకు ఎర్ర బోనాల ప్రదర్శన నిర్వహించి బస్సు జాతకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజీవ్ చౌక్ లో జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ. బిజెపి దేశ సంపదను ఆదాని అంబానీలకు కట్టబెడుతూ సమాజంలో ఆర్థిక సమాన తలను మరింత పెంచుతుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తుందన్నారు. మతపరమైన చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందుతుందని దీనికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. సమాజంలో అంతరాలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ ఏమిచ్చిందని కొందరు ప్రశ్నిస్తుంటారని ప్రజలకు ప్రశ్నించటం, పోరాడటం పరిష్కారం సాధించటం నేర్పింది కమ్యూనిస్టు పార్టీ యే అన్నారు. ఎవరికి కష్టం వచ్చినా, అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి సిపిఐ పోరాడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ని బలోపేతం చేయాలన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే వందేళ్ళ ముగింపు ఉత్సవాల్లో పార్టీ శ్రేణులు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె. చంద్రయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా నేత పృథ్వినాదం, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ పట్టణ కన్వీనర్ జయమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి కుతుబ్, సిపిఐ పట్టణ మాజీ సహాయ కార్యదర్శి కురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, డివిజన్ కార్యదర్శి వంశి, మహిళా నేతలు శిరీష, వెంకటమ్మ, జ్యోతి, అంజనమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.





ఆకట్టుకున్న సిపిఐ ఎర్ర బోనాల ప్రదర్శన
సిపిఐ జాత సందర్భంగా ఎర్ర బోనాల ప్రదర్శన వనపర్తి పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. కుండలను ఎరుపు రంగుతో అలంకరించి సుత్తె కొడవలి గుర్తులతో సింగారించి, ఎర్ర చీరలు, జెండాలు, కండువాలు ధరించిన మహిళలు సిపిఐ ఎర్ర బోనాలను నెత్తికెత్తుకొని పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ రాజీవ్ చౌక్ మీదుగా పాలిటెక్నిక్ వరకు ప్రదర్శన సాగింది. పట్టణ ప్రజలు ఎర్ర బోనాలను ఆసక్తిగా తిలకించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయోత్సవంలో పాల్గొన్న శ్రీరంగాపురం మండలం, కంబాలపురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు

తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 15ప్రియమైన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు,తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మన ప్రియతమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ %ు%. నవీన్ యాదవ్.చారిత్రక విజయం దిశగా సాగుతున్నారు . ఇది ప్రజాస్వామ్య విజయం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసానికి నిదర్శనం.ఈ చారిత్రక విజయాన్ని ఘనంగా జరుపుకోవడానికి, వనపర్తి జిల్లాలోని శ్రీరంగపురం మండలంలోని, కంబాలపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య , గ్రామ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ , శ్రీరంగపురం మండలం సాగర సంగం అధ్యక్షులు నేరడి ఆనంద్ సాగర్ , రాములు యాదవ్, వెంకటయ్య, ఈశ్వర్, నాగేష్, అశోక్ నాయుడు, శాంతయ్య, కుమారు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ






తొలి సమయం దంతాలపల్లి నవంబర్ 15:
బాలల దినోత్సవం సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్
దంతాలపల్లి లో స్వయం పరిపాలన దినోత్సవం శు
క్రవారం ఘనంగా జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గా ఏ వంశీ
ఎంఈఓ గా పి ప్రణీత డీఈవోగా వాత్సవ్ మరియు
ఆర్జెడిగా సిహెచ్ సంజన లు తమ పాత్రలకు
జీవం పోసినట్లుగా వ్యవహరించారు
తదనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు
ఈనాటి కార్యక్రమం గురించి సమావేశం
జరిగినది ఇందులో పాల్గొన్న విద్యార్థిని
విద్యార్థులు తమ అనుభవాల గురించి చక్కటి
ఉపన్యాసాలు ఇచ్చారు.
అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు
పల్ల వేణుమాధవరెడ్డి తమ అమూల్యమైన
సందేశాన్నిస్తూ విద్యార్థులను అభినందించి
బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈనాటి
కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ ఎం
ఏ శ్రీదేవి. ఉపాధ్యాయ కార్యదర్శి సురేంద్ర
గుప్తా మరియు ఉపాధ్యాయిని
ఉపాధ్యాయులు అందరూ పాల్గొని తమ
అమూల్యమైన సందేశాలను ఇచ్చి పిల్లలను
అభినందించారు.

తొలి సమయం దిన పత్రిక

ఆదివారం16 నవంబర్ 2025

## వైద్యం వికటించి కాడెద్దు మృతి



తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 15 : నర్సింహులపేట మండలం కౌసల్యాదేవిపల్లి రూప్ల తండా గ్రామానికి చెందిన రైతు బానోత్ శ్రీను కు చెందిన కాడేద్దు నిన్నటి నుండి అనారోగ్యానికి గురయ్యి మేత మేయకపోవడం లేదు అని గ్రామీణ సంచార పశు వైద్యశాల 1962 సమాచారం అందించడంతో వైద్య సిబ్బంది వచ్చి ఇంజక్షన్ చేసి వెళ్లారని ఇంజక్షన్ చేసిన కొద్దిసేపటికే ఎద్దు మృతిచెందింది అని వైద్యం వికటించడం తోనే తన ఎద్దు మృతి రైతు బాణోత్ శ్రీను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

లిదంతాలపల్లి మండల కేంద్రంలో

## రైతన్న గౌడ్ ఆన్న లకు అందుబాటులో పనిముట్ల కొలిమి

### పనిముట్ల తయారీదారు నాయకపు కళ్యాణ్





తొలి సమయం దంతాలపల్లి నవంబర్ 15 : దంతాలపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన రిత్విక కమ్మరి కొలిమి ఏర్పాటు చేసి పేద రైతులకు అందుబాటులో సరసమైన ధరల్లో పనిముట్లను అందిస్తున్నట్లు నాయకపు కళ్యాణ్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునికమైన మిషన్ ద్వారా రైతులకు కావాల్సిన నాగండ్లు ,కొడవలి, కత్తులు ,గొడ్డళ్లు, గీత వివిధ రకాల చేతివృత్తుదారులకు కావలసిన పనిముట్లను వారు కోరిన విధంగా వివిధ రకాల డిజైన్లతో తయారుచేసి అందిస్తున్నానని, పేద మధ్యతరగతిలో పుట్టిన కుటీర పరిశ్రమను ఏర్పరచుకొని రైతులకు కావలసిన పనిముట్లను తయారు చేసి నాణ్యతతో కూడిన పనిముట్లను అందిస్తున్నానని,మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణ్ కోరారు పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తిని కాబట్టి అందరికీ అందుబాటులోకి పనిముట్లను తయారుచేసి వారికి అందిస్తున్నానని అన్నారు ప్రజలు ఈ విషయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు , ప్రజలకు అవసరమైన పనిముట్లను సరసమైనదారులకు సకాలంలో అందించడమే మా లక్ష్యం అని అన్నారు, నా కుటుంబాన్ని ప్రభుత్వం గుర్తించి నాకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

## చలికాలంలో తీవ్ర ఒళ్లు నొప్పులా? - ఈ జాగ్రత్తలు తీసుకుంటే మంచిదంటున్న నిపుణులు!

చలికాలం మొదలయితే చాలు బద్ధకం ఆవహిస్తుంది. ఉదయాన్నే ఒళ్లంతా నొప్పులతో నిద్రలేవడానికి చాలా మందికి ఇబ్బందిగా ఉంటుంది. కొందరైతే కీళ్ల నొప్పులతో లేచి నడవలేని పరిస్థితి ఉంటుంది. అందుకే శీతాకాలంలో శరీరాన్ని వీలైనంత వెచ్చగా ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో చలికాలంలో ఒళ్లు నొప్పులు ఎందుకు వస్తాయో? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం!వాతావరణ మార్పులు : చలి పెరిగే కొద్దీ, వాతావరణ పీడనం తగ్గుతుందంటున్నారు నిపుణులు. ఈ పీడన మార్పు వల్ల కీళ్ల చుట్టూ ఉన్న కండరాలు, స్నాయువులు, లిగమెంట్లు కొద్దిగా ఉబ్బుతాయని చెబుతున్నారు. దీని కారణంగా కీళ్లపై ఒత్తిడి పెరగడం వల్ల నొప్పి, పట్టేసినట్టు అనిపిస్తుందని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఈ నొప్పి ఎక్కువగా ఉంటుందని వివరిస్తున్నారు. వాతావరణ పీడనంలో మార్పులు మైగ్రేన్లు, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫైబ్రోమైయాల్జియా, ఆస్టియో ఆర్థరైటిస్–ప్రేరిత నొప్పి, వెన్నునొప్పి, న్యూరోపతిక్ నొప్పి వంటి వివిధ రకాల నొప్పికి కారణమవుతాయని అధ్యయనం పేర్కొంది.

రక్త ప్రసరణ తగ్గడం : చలికి శరీరంలో రక్త సరఫరా నిదానించి ఒళ్లంతా తిమ్మిర్లు, నొప్పులు వస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఎక్కువ సమయం కదలకుండా కూర్చోకూడదని, మధ్యలో కాళ్లూ, చేతులను సాగదీస్తూ ఉండాలని సూచిస్తున్నారు.

కదలిక లేకపోవడం : చలి కారణంగా చాలా మంది ఇంట్లోనే ఉండటానికి ఇష్టపడతారు. దీంతో వ్యాయామం లేదా శారీరక శ్రమను తగ్గిస్తారు. శారీరక కదలిక లేకపోవడం వల్ల కండరాలు బలహీనపడి, కీళ్లు బిగుసుకుపోతాయని, ఇది నొప్పులకు దారితీస్తుందని చెబుతున్నారు. శీతాకాలంలో మనం కొంచెం ఎక్కువగా చురుగ్గా ఉండమని, కాబట్టి మనం కొంచెం ఎక్కువగా నొప్పిని అనుభవిస్తామని %ఎముశ్రీష్ట్ర ఖఅఅజవతీంఓఎ శీట ఘ్పుష్ట్ర% అధ్యయనం పేర్కొంది. అలాగే చలితో, కొన్నిసార్లు మన కీళ్లు కొంచెం తక్కువ స్థితిస్థాపకతను కలిగి ఉంటాయని తెలిపింది.

కీళ్ల ద్రవం చిక్కబడటం : కీళ్లకు కందెన వలె పనిచేసే సైనోవియల్ ఫ్లూయిడ్ చలిలో మరింత చిక్కబడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల కీళ్ల కదలిక తగ్గి, నొప్పి, బిగుసుకుపోవడం పెరుగుతుందని అంటున్నారు. అంతేకాకుండా, చల్లటి వాతావరణానికి ఎముకల్లో ఉండే గుజ్జు గట్టిపడుతుందని తెలియజేస్తున్నారు. ఒళ్లు నొప్పులకు ఇది కూడా ఒక కారణంగా తెలియజేస్తున్నారు. అందుకే స్నానానికి గోరువెచ్చటి నీళ్లు ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుందని సలహా ఇస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

రోజూ 30 నుంచి 45 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. శరీరాన్ని కదలకుండా ఉంచడం వల్ల చలికాలంలో నొప్పులు మరింత ఎక్కువవుతాయని హెచ్చరిస్తున్నారు.చలికాలంలో నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల ఎప్పటి వ్యర్థాలు అప్పుడే బయటకు వెళ్లిపోతాయని అంటున్నారు. దీని వల్ల శరీరం బద్ధకం నుంచి బయటపడి యాక్టివ్‌గా ఉంటుందని తెలియజేస్తున్నారు.

# తెల్లోళ్ల పైకి తొలి ఆదివాసీ బాణం



గుమ్మడి లక్ష్మీనారాయణ,
ఆదివాసీ రచయితల వేదిక వ్యవస్థాపకులు



భారతదేశంలోని ఆదివాసీ ప్రజల తొలి పోరాట స్ఫూర్తి ప్రధాత బిర్సాముండా. బ్రిటీష్ పాలనను తొలిసారి వ్యతిరేకించిన స్వయం పాలన నినాదం ఆయన సొంతం. బిర్సాముండా జీవన పోరాట గమనం (1875–1900), కాగా తెలంగాణాలో నైజాం నవాబులను ఎదురించిన కుమ్రంభీం జీవన పోరాట కాలం (1901–1940)లో సమీప సారూప్యత కన్పిస్తుంది. ఇద్దరి పోరాటపంథా పరాయి పాలనను ధిక్కరించే "స్వయం పాలన" నినాదం ఒక్కటే. బిర్సాముండా ఈశాన్య రాష్ట్రాలలో ఆంగ్లేయులపై రణభేరి మ్రోగిస్తే, కుమ్రంభీం తెలంగాణలో నైజాములు, రజాకార్లపై తుడుం మ్రోగించాడు. ఆనాటి ఆదివాసీ పోరాటవీరుల చరిత్రను, విజయ గాధలను స్వతంత్ర భారతదేశం గుర్తించక పోవడం గర్హనీయం.

**వారిపైనే తొలి తిరుగుబాటు:**

దేశంలోని ఆదివాసీల్లో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సాముండా. బ్రిటీష్ వాళ్లకు వ్యతిరేకంగా 'స్వయం పాలన' నినాదం ఇచ్చాడు. బీహార్ తో పాటు అనేక రాష్ట్రాల్లో ఆదివాసీల రాజ్యాన్ని తేవటానికి సమరశంఖం పూరించాడు. తెల్లోళ్లను తరిమేయటమే జీవిత లక్ష్యంగా బీహార్ గిరిజన ప్రాంతంలోని బిర్సా కొండల్లో (1886–1894లో) విప్లవం నడిపాడు. ముండా తెగకు చెందిన సుగుణ, కార్మిహాలు దంపతులకు 1875 నవంబర్ 15న పుట్టిన ఈ యోధుడు భూమి కోసం, భుక్తి కోసం, ఆదివాసీల అటవీ హక్కుల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించాడు. నాటి బీహార్ లోని ఛోటానాగ్పూర్ సమీప చెల్కడ ప్రాంత పరిధిలోకి వచ్చే బాబా గ్రామానికి చెందిన బిర్సాముండాని ఆయన తండ్రి ఒక సైంటిస్టుగా చూడాలనుకున్నాడు. దీంతో 'ఉలిహటు' క్రిస్టియన్ మిషనరీ స్కూల్లో చేర్పించాడు.

ఆ బడిలో జాయిన్ చేర్చుకోవాలంటే క్రైస్తవుడిగా మారాలనేది వారి నియమం. తండ్రి చిన్నప్పటి నుంచీ క్రిస్టియనే కావటంతో బిర్సాముండాకి కూడా మతం మార్చారు. అతని పేరును రికార్డుల్లో బిర్సా డేవిడ్గా నమోదు చేశారు. అప్పట్లో క్రిస్టియన్ మిషనరీలు చేసే మోసాలను ఆ వయసులోనే పసిగట్టిన బిర్సాముండా తిరిగి హిందూ మతాన్ని స్వీకరించాడు. జీవితంలో మొదటి ఆందోళనను క్రిస్టియన్ మిషనరీల ఆగడాలపైనే ప్రకటించాడు. మత మార్పిళ్లకు నిరసనగా గళం వినిపించాడు. ఆ ఉద్యమం కాస్తా బ్రిటిషోద్యమంగా మారింది. బిర్సాముండా ఆదివాసీల ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తూనే పేదరికంతో బాధపడుతున్న వర్గాలను ఆదుకోవటానికి శక్తి మేరకు కృషి చేశాడు. ఆరోగ్యం బాగాలేని స్థానికులకు ప్రకృతి వైద్యం అందించాడు. బీహార్, చత్తీస్గఢ్ ప్రజలకు బిర్సాముండా సేవాగుణం సాక్షాత్తూ భగవత్ స్వరూపమే. ఇండియాలో ఇతర మతాలు బలోపేతం కావటాన్ని సహించలేకపోయిన బ్రిటిష్ పాలకులు బిర్సాముండాని ఛోటానాగ్పూర్ ప్రాంతంలో 1895 ఆగస్టు 25న అరెస్ట్ చేసి రెండేళ్లకు పైగా జైల్లో ఉంచారు. దీంతో ఆయన విడుదల కోరుతూ జాతీయోద్యమకారులు పెద్దఎత్తున బ్రిటిషర్లపై ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వం ఎట్టకేలకు 1897 నవంబర్ 30న బిర్సా ముండాని విడుదల చేసింది.

**నూనూగు మీసాల వయసులోనే:**

జైలు నుంచి బయటకు వచ్చాక బిర్సాముండా తన తెగ ప్రజలకు నైతిక విలువలను, హిందూ మతాన్ని ఆచరించాల్సిన అవసరాన్ని వివరించాడు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని సూచించాడు. స్వయంగా నుదుటన బొట్టు పెట్టుకొని, వీపున జంధ్యం వేసుకొని చూపాడు. ఆ రోజుల్లో తెల్లోళ్లు, వాళ్ల తాబేదార్లు ఆదివాసీల సాగు భూములకు పన్నులు విధించేవారు. వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారీ భూములుగా మార్చేవారు. దీంతో చాలా మంది ప్రజలు అస్సాం లోని తేయాకు తోటల్లో కూలి పనుల కోసం వలసవెళ్లేవారు. దీన్ని గమనించిన బిర్సాముండా.. వన జీవులందరినీ సమావేశపరిచి, బ్రిటిష్వాళ్ల కప్పాలపై తిరుగుబాటు జెండా ఎగరేశాడు. తెల్లోళ్లను తరిమి కొట్టాలని పిలుపునిచ్చాడు. అనుచరులతో కలిసి బాణాలు ధరించి 1899 డిసెంబర్ 24న భారీ 'ఉల్ గులాన్' (తిరుగుబాటు ర్యాలి) నిర్వహించాడు. హిందువులతోపాటు ముస్లింలు కూడా ఆయన నాయకత్వానికి మద్దతు తెలిపి వెంట నడిచారు. ఇదంతా నూనూగు మీసాల యువకుడిగా ఉన్నప్పుడే బిర్సాముండా సాధించాడు.

ఈ చర్యలను గమనించిన బ్రిటిష్ ప్రభుత్వం కుట్ర చేసి 1900 సంవత్సరం ఫిబ్రవరి 3న బంధించి రాంచీ జైలుకు తరలించింది. అక్కడ గుట్టుచప్పుడు కాకుండా విష ప్రయోగం చేసి బలితీసుకుంది. దీంతో.. పట్టుమని పాతికేళ్లు కూడా నిండని వయసులోనే దేశాన్ని పరాయి పాలన నుంచి విడిపించటం కోసం పరితపించిన ఒక ఆశాజ్యోతి బందిఖానాలో నాలుగు గోడల మధ్య 1900 జూన్ 9న ఆరిపోయింది. అనంతర కాలంలో బిర్సా స్ఫూర్తితో ముండా, ఒరియాన్, సంతాల్ తెగలు తమ హక్కులను సాధించుకున్నాయి.

ఈశాన్య రాష్ట్రాలకు చెందిన గిరిజనులకు స్వయంపరిపాలన అధికారం రాజ్యాంగం లోని 6వ షెడ్యూల్ ద్వారా లభించింది. తర్వాత సరిగ్గా వందేళ్లకు (2000 నవంబర్ 15న) ఆయన జయంతి నాడు దేశంలో 28వ రాష్ట్రంగా జారండ్ ఏర్పడింది. ఆ రాష్ట్ర ప్రభుత్వం బిర్సా ముండా సేవలను తగిన విధంగానే గుర్తు చేసుకుంటోంది. జారండ్ రాజధాని రాంచీలో బిర్సాముండా పేరిట ఒక యూనివర్సిటీని, ఇతర ప్రభుత్వ సంస్థలను నెలకొల్పింది. ఆదివాసీ విప్లవ వీరుడు బిర్సాముండా నాటి బీహార్ లోని దొమారీ హిల్స్ లో తన పోరాటాన్ని ప్రారంభించాడు. ఈ కొండల నుంచే అప్పటి బ్రిటిష్ పాలకులపై ఆయన యుద్ధం మొదలెట్టాడు. దీంతో బిర్సాముండా పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఇక్కడి కొండల్లో ఓ స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2021లో బిర్సా ముండా జయంతి ఐన నవంబర్ 15ను "జన్ జాతీయ గౌరవ్ దివస్" గా ప్రకటించి అధికార కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

**( నవంబర్ 15: బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా....)**

## భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

### ఎంపీపీ ఎస్ ముత్తారపుకట్ట.



తొలి సమయం, ముత్తారపుకట్టనవంబర్, 15.బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ప్రకటించిన జనజాతి గౌరవ దివస్ కార్యక్రమం వేడుకలు ఎంపీపీ ఎస్ ముత్తారపు కట్ట పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, ఆరెం రవికుమార్, కిన్నెర మౌని ప్రత్యూష, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పొడుగు అంజమ్మ, ఊకె లక్ష్మీ విద్యార్థులు భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పాఠశాల హెచ్ఎం కబ్బాకుల రవి మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా ఝూర▯ండ్ చోటానాగపూర్ కేంద్రంగా ఒరిస్సా, బీహార్, కలకత్తా రాష్ట్రాల్లోని ఆదివాసీలను ఏకతాటిపై తీసుకువచ్చి భారతదేశ స్వాతంత్ర్యం కోసం, ఆదివాసీల స్వయం పాలన కోసం హక్కుల కోసం బ్రిటీషు సామ్రాజ్యవాదులపై పోరాటం చేసి ఆదివాసీలలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారని అన్నారు.భూస్వాములు, పెట్టుబడి దారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటం చేశారని, ఆదివాసుల సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడం కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు.దేశ స్వాతంత్ర్య కోసం, ఆదివాసీల స్వయం పాలన కోసం పోరాడుతూ బ్రిటీషు వారి నిర్బంధంలో జైలులో విషాహారం ద్వారా 25 సంవత్సరాల వయస్సులో వీరమరణం పొందారని అన్నారు.

## నిఘా నేత్రలను ప్రారంభించిన ఎమ్మెల్యే.

### భూక్యా శోభన్ బాబును సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.

### చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఉపేక్షించేది లేదు.

### ఎస్ఐ కరుణాకర్.





తొలి సమయం :ఇనుగుర్తి,నవంబర్ 15:ఇనుగుర్తి మండల కేంద్రంలో అయ్యగారిపెల్లి గ్రామానికి చెందిన భూక్యా శోభన్ బాబు ఇనుగుర్తి మండలానికి బహుకరించిన రెండు లక్షల 55 వేల విలువ గల 20 సోలార్ నిఘా నేత్రాలను స్థానిక రైతు వేదిక భవనంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ప్రారంభించారు. రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిఘా నేత్రలను బహుకరించిన భూక్యా శోభన్ బాబును ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇనుగుర్తి గ్రామం చరిత్ర గల గ్రామమని చట్ట వ్యతిరేక పనులకు ఉపయోగకరంగా ఉండే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం శుభ పరిణయంగా ఇంతటి మహోన్నత కార్యక్రమానికి సహకరించిన శోభన్ బాబును అభినందిస్తూ మరిన్ని కార్యక్రమా లకు ముందడుగు రావాలని, యువత మంచి మార్గంలో నడవాలని ఇనుగుర్తి గ్రామానికి మంచి పేరు ప్రత్యేకతలు తీసుకురావాలని,చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదు అని చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కరుణాకర్ కి సూచించారు. శోభన్ బాబు మాట్లాడుతూ ఇక్కడే పుట్టి పెరిగిన నా జన్మ స్థలానికి నా వంతు సహాయంగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయడానికి సిద్ధంగాఉన్నానని, మునుముందు ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం మరిన్ని పనులు చేయడానికి ముందుకు సాగుతనని అన్నారు.

ఎస్సై మాట్లాడు ఇలాంటి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఎలాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఎస్సై గంగారపు కరుణాకర్ మరియు జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం16 నవంబర్ 2025

# అప్పారెల్ పార్కు.. ఆమె మార్కు





ఒక సంస్థ ఆమె జీవితాన్ని మార్చేసింది. ఎనిమిది గంటల పనిదినాన్ని, స్థిరమైన ఆదాయాన్ని సమకూర్చింది. ఆమె ఆ సంస్థ ఉత్పత్తులకు నాణ్యతను జోడించింది. అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లింది. మహిళా సిబ్బందే మానవ వనరులుగా.. సిరిసిల్ల అప్పారెల్ పార్కులో..

ఒక సంస్థ ఆమె జీవితాన్ని మార్చేసింది. ఎనిమిది గంటల పనిదినాన్ని, స్థిరమైన ఆదాయాన్ని సమకూర్చింది. ఆమె ఆ సంస్థ ఉత్పత్తులకు నాణ్యతను జోడించింది. అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లింది. మహిళా సిబ్బందే మానవ వనరులుగా.. సిరిసిల్ల అప్పారెల్ పార్కులో.. గోకుల్‌దాస్ గ్రూప్‌కు చెందిన గ్రీన్ నీడిల్ యూనిట్ గెలుపు కథ ఇది. వేయిమంది మగువల సమష్టి విజయగాథ ఇది.అంత శ్రమలోనూ మోహాల మీద చిరునవ్వు. ఎంత ఒత్తిడినైనా భరించగలిగే మనోబలం. ఒకరా ఇద్దరా.. వేయిమంది. కారా?నా వాళ్లకు జీతం మాత్రమే ఇస్తున్నది. వాళ్లు మాత్రం శ్రమతత్వంతో కారా?నాకు జీవితం ఇచ్చారు. అనతికాలంలోనే.. అమెరికా విపణి వరకూ తీసుకెళ్లారు. నూలుదారాలతో సుతిమెత్తని లోదుస్తులు తయారుచేస్తున్న ఆ జీవితాల వెనుక.. గతంలో కష్టాలు ఉండేవి. రెక్కలు ముక్కలు చేసి బీడీలు చుట్టినా కడుపు నిండని దైన్యం. నిత్యం పొగాకు మధ్యే గడపడం వల్ల రోగాల భారం. పొగచూరిన ఆ బతుకులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ చొరవతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రూ. 170 కోట్లతో ఏర్పాటు చేసిన అప్పారెల్ పార్కులో.. గార్మెంట్ పరిశ్రమలు పెట్టుబడులు పెట్టాయి. గోకుల్‌దాస్ కంపెనీకి చెందిన గ్రీన్ నీడిల్ యూనిట్ సుమారు వెయ్యి మంది మహిళలకు ఉపాధి కల్పించింది. ఎనిమిది గంటల పనిదినంతో వాళ్లంతా నెలనెలా రూ. 7,500 వేతనం పొందుతున్నారు. అలా జిల్లాలోని 13 మండలాల మహిళలకు చేతినిండా పని దొరుకుతున్నది. ఇక్కడి మహిళలు తయారు చేసిన లోదుస్తులను గ్రీన్ నీడిల్ సంస్థ వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నది. తాజాగా, అమెరికాకు పంపారు కూడా! ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ మహిళల నైపుణ్యాన్ని అభినందించారు. ఆరోగ్యవంతమైన పనివాతావరణం, సకల సదుపాయాలు, ఉద్యోగ భద్రత, స్థిరమైన ఆదాయం, నలుగురిలో గౌరవం, రవాణా సౌకర్యం.. ఇంతకుమించి ఎవరైనా ఏం కోరుకుంటారు? టెక్స్‌ఫోర్ట్ ఇండియా అనే సంస్థ కూడా అప్పారెల్ పార్క్ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించనుంది. భవన నిర్మాణ పనులు తుది దశకు వచ్చాయి. రానున్న కొద్ది నెలల్లో మరో రెండువేల మంది మహిళలు ఆర్థిక సాధికారత సాధించనున్నారు.

### మారిన జీవితాలు

'ఇంటర్ వరకు చదువుకున్నా. చిన్నప్పటి నుంచీ బీడీలు చుట్టాను. నెలకు రెండువేలు సంపాదించినా గగనమే. మా ఆయన పవన్ బంగారం పనిచేస్తారు. అయిదేండ్ల నుంచీ బీడీల పని అంతంత మాత్రమే ఉంది. కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. ఏడాది క్రితం గ్రీన్ నీడిల్ సంస్థలో చేరాను. నెలనెలా ఠంచనుగా జీతం వస్తుంది' అంటున్నది కిరణ్మయి. 'మాది నేతకుటుంబం. నా భర్త వేణు సాంచాల పని చేస్తుండే. ఏడాది కింద ఆరోగ్యం బాగా లేక చనిపోయిండు. ఇద్దరు కూతుళ్లున్నారు. నాకు బీడీల పని తప్ప ఇంకోటి రాదు. ఆ కంపెనీ కూడా సరిగా నడుత్తలేదు. ఏడాదిన్నర కింద మా గల్లీకొచ్చిన కేటీఆర్‌ను మహిళలమంతా కలిసి ఏదన్న పని ఇప్పియ్యమన్నం. ఒకరు, ఇద్దరు కాదు. పదివేల మందికి ఉపాధి కల్పిస్తానన్నడు. అన్నట్లే అప్పారెల్ పార్కులో మిషన్ కుట్టే పని కల్పించిండు. వచ్చిన జీతంతో ఇద్దరు బిడ్డలను చదివిస్తున్న' అంటూ తన జీవితంలో వచ్చిన మార్పును వివరించింది జడల పద్మ. నిజమే, సిరిసిల్ల మహిళలు పిల్లల చదువులకు పెద్దపీట వేస్తున్నారు. సంపాదనలో కొంత భాగం అందుకే కేటాయిస్తున్నారు. ఎందుకంటే, వాళ్లలో చాలామంది చదువులు పేదరికం కారణంగా పదో తరగతి దగ్గరే ఆగిపోయాయి. తమ పిల్లలైనా పెద్ద చదువులు చదవాలని వాళ్ల ఆశ. ఆ కలలను గ్రీన్ నీడిల్ కొలువు నిజం చేస్తున్నది. మునుపటితో పోలిస్తే మహిళల ఆరోగ్యమూ మెరుగుపడింది. సమయానికి తింటున్నారు. సంపాదన పెరిగింది కాబట్టి పోషకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

అందులోనూ దాదాపుగా అందరివీ పొగచూరిన జీవితాలే. బీడీ పరిశ్రమలో పనిచేయడం అంటే.. ఊపిరితిత్తులను కష్టపెట్టడమే. పొగతాగడంలోని దుష్ప్రభావాలన్నీ ఉంటాయి. 'మాది మహారాష్ట్ర. నన్ను ఇక్కడికి ఇచ్చింన్రు. సిరిసిల్లకు వచ్చినంకే బీడీలు సుట్టినా. తంబాకు వాసన పడక పోయేది. తలనొప్పి వచ్చేది. ఏడాది కింద టెక్స్‌టైల్ పార్కులో కుట్టు ట్రైనింగ్‌కు పోయిన. కంపెనీలో పని దొరికింది. మా ఆయన సాంచాలపై బతుకమ్మ చీరలు నేస్తుండు. నెలకు రూ. 15 నుంచి రూ. 20 వేల కూలీ వస్తుంది. నాకు రూ. 7500ల జీతం వస్తుంది. మంత్రి కేటీఆర్ దయవల్ల ఇద్దరం కలిసి సంపాదిస్తున్నం.

బీడీల పనికి దూరమైనంక నా ఆరోగ్యం మంచిగుంది' అని సంతోషంగా చెబుతుంది ఆడెపు ఉమారాణి. నేర్పించేవాళ్లు ఉండాలేకానీ.. ముదితల్ నేర్వగరాని విద్యల్లేవు. బీడీలు చుట్టిన చేతులే ఇప్పుడు.. కుట్టు మిషన్‌ల మీద అద్భుతాలు చేస్తున్నాయి. రెండేండ్ల క్రితం వరకూ బానోతు సుజాత అందరిలాంటి మహిళే. కుట్టు శిక్షణ ఆమెలోని నిపుణురాలిని ప్రపంచానికి పరిచయం చేసింది. ఇప్పుడు, ఆమె కత్తెర పట్టుకుంటే.. కటింగ్ పక్కాగా జరిగిపోవాల్సిందే. తేడా రాదు. లోపం ఉండదు. టెక్స్‌టైల్ పార్క్‌లోని ఒక్కో మహిళ జీవితమూ ఓ గెలుపు కథే.

# అతివలను మంత్రముగ్ధుల్ని చేస్తున్న రెయిన్ బో జువెలరీ..








చిరుజల్లులు కురిసేవేళ.. హరివిల్లులు విరిసేవేళ..అందమంతా ఆమె కళ్లలోనే ఉందేమో అనిపించేంత ఆశ్చర్యం. తనకే సొంతమనుకున్న ఇంద్రధనుస్సు రంగులన్నిటినీ ఆకాశం ఆచ్ఛాదనగా వేసుకుందేమో అనుకునేంత సంభ్రమం. అందుకే హరివిల్లు నగజల్లులు ఆమెపై కురిసేలా ఎన్నో సోయగాలు ముస్తాబవుతున్నాయి. 'రెయిన్ బో జువెలరీ' చినుకు తడికి చిగురు తొడుగుతున్నది.ఆకాశంలో అగుపించే సప్తవర్ణాలూ సంక్రాంతి ముగ్గును తలపిస్తాయి. సౌందర్యానికి సరిలేని చిరునామాగా అనిపిస్తాయి. వృత్తలేఖినితో గీయకపోయినా ఆ కోణంలో అణువంత కూడా అపభ్రంశం ఉండదు. ఒక్కో ప్రఖ్యాత చిత్రకారుడూ తన ప్రతిభను చూపుతూ గీసినట్టు ప్రతిసారీ ఆ రంగుల మేళవింపులో వినూత్నతే. అందుకే ఆ అందం ఆభరణానికి అచ్చమైన జోడీ అయింది. హరివిల్లు నగలు అతివకు చేరువయ్యాయి. ఇంద్రధనుస్సు ఆభరణాలు మగువ హృదిని మృదువుగా ముద్దాడాయి.ఆమె కోసం మలిచే ఆ సొమ్ముల్లో చెవి లోలాకులు, చేతి గొలుసులు చక్కనైన వన్నెల్లో, మరెన్నో నగిషీల్లో మెరిసిపోతున్నాయి. మెడలో నగగా వేలాడే ఇంద్రధనుస్సుకు ఎనామిల్ సోకులూ, రాళ్ల సొంపులూ తోడవుతున్నాయి. అందమైన హస్తాలకు అంగుళీకమైన హరివిల్లు కొండను అద్దంలో చూసిన అనుభూతిని కలిగిస్తుంది. పచ్చ బంగారమైనా, కాకి బంగారంతో తయారైనా కాంతకు కాంతులద్దడమే ఈ విల్లు విరిసిన బాణపు లక్ష్యం. అది చేరిందీ లేనిదీ అలంకరించుకుంటేనే అర్థమవుతుంది మరి!

# ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులు కుబేరుల పిల్లలకేనా?..









ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులు కుబేరుల పిల్లలే చేయాలా? లేదు. నిఫ్ట్‌ను తలపించే సంస్థలు రాజధానిలోనే ఉండాలా? కానే కాదు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలోని ఫైన్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు తమదైన కళా ప్రతిభతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. అంతర్జాతీయ పత్రికలకు ముఖచిత్రాలు ఇస్తున్నారు. జాతీయ వేదికల మీద సత్తా చాటుతున్నారు.సంప్రదాయ చదువులు విద్యార్థులను పరాధీనులను చేస్తున్నాయి. గుమస్తా కొలువులకు మాత్రమే పనికొచ్చేలా తీర్చిదిద్దుతున్నాయి. కాబట్టే, తెలంగాణ సర్కారు.. సృజనాత్మక విద్యకు పెద్దపీట వేస్తున్నది. అందుకు నిలువెత్తు సాక్ష్యం.. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లిలోని.. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటైన ఫైన్ ఆర్ట్స్ అకాడమీ. ఇక్కడ 150 మంది విద్యార్థినులు తమకు ఆసక్తి, అభిరుచి ఉన్న రంగంలో శిక్షణ పొందుతున్నారు. ఫ్యాషన్ డిజైనింగ్,ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, ఇంటీరియర్ డెకరేషన్, ఫొటోగ్రఫీ, డిజిటల్ ఇమేజింగ్.. దేనికదే ప్రత్యేకం. ఒక్కో విద్యార్థి మీదా రూ.15 లక్షలు నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తున్నది సర్కారు. అత్యా ధునిక ల్యాబొరేటరీ సిద్ధం చేశారు. ఎగ్జిబిషన్‌లు, పోటీలకు వెళ్లాలనుకునేవారికి సకల వసతులూ కల్పిస్తారు. ఆ సృజనాలయం సానబట్టిన ఆణిముత్యమే గుగులోతు మమత.సిరిసిల్ల ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో ఫొటోగ్రఫీ కోర్సు చేస్తున్న మమతకు ఈ మధ్యే అంతర్జాతీయ గుర్తింపు లభించింది. తను తీసిన ఓ గిరిజన మహిళ ఫొటోను ఫ్యాషన్ మ్యాగజైన్ 'వోగ్ ఇటాలియా' ముఖచిత్రంగా ప్రచురించింది. మంత్రి కేటీఆర్ ఆ కవర్ పేజీని ట్విట్టర్‌లో పోస్ట్ చేసి మరీ ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందించారు. కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, బంజెపల్లి మమత సొంతూరు. తనకు బాల్యం నుంచీ ఫొటోగ్రఫీ అంటే ఇష్టం. ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో చేరతానంటే.. మొదట అమ్మ బుజ్జి వద్దన్నది. నాన్న కీమ నాయక్ మాత్రం ప్రోత్సహించారు. దీంతో తల్లి కూడా కాదనలేకపోయింది. చదువులో భాగంగా ఫొటోగ్రఫీ అధ్యాపకుడు రఘు థామస్ ఓ అసైన్‌మెంట్ ఇచ్చారు. సొంతూరి ఆత్మను ఆవిష్కరించే ఛాయాచిత్రాలు తీసుకురమ్మని సూచించారు.ఆ ప్రాజెక్ట్‌లో భాగంగా తన నాయనమ్మ ఫొటోలనూ తీసింది మమత. ఫొటో కోసం ఎంచుకున్న కోణం, చీకటి వెలుగులు, నేపథ్యం.. రఘు థామస్‌కు ఎంతో నచ్చాయి. తనే చొరవ తీసుకుని అంతర్జాతీయ ఫ్యాషన్ మ్యాగజైన్‌కు పంపారు. వెంటనే అది ప్రచురితం కావడంతో మమత ఆనందానికి అవధులు లేకుండా పోయింది. "నేను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్నప్పుడు.. నాన్న కళ్లలో ఆనందం చూశాను. నన్ను ఎగతాళి చేసినవారికి చెంప ఛెళ్లు మనిపించే సమాధానం ఇవ్వగలిగాను. భవిష్యత్తులో ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్‌గా పేరు తెచ్చుకోవాలని నా కోరిక. పోర్ట్రెయిట్ ఫొటోగ్రఫీ మీదా ఆసక్తి ఉంది. తల్లిదండ్రులు, గురువు రఘుథామస్, ప్రిన్సిపల్ రజని, ఇతర అధ్యాపకులకు కృతజ్ఞతలు" అంటున్నది మమత.

### ఆణిముత్యాలు అనేకం

ఈ ఆవరణలో క్లిక్ క్లిక్ పాఠాలు నేర్చుకున్న సిద్దం మౌనిక అరకులో జరిగిన జాతీయస్థాయి ఫొటోగ్రఫీ వర్క్‌షాప్‌లో పాల్గొన్నది. ల్యాండ్ స్కేప్ విభాగంలో బంగారు పతకం సాధించింది. ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ మండలం, కన్నాపూర్ తన స్వగ్రామం. ఇక్కడి విద్యార్థులు అనిత, శ్రు తి ముంబైలో జరిగిన జాతీయ స్థాయి ఇంటీరియర్ డెకరేషన్ సదస్సులో పాల్గొన్నారు. ఇద్దరి స్కెచింగ్‌లకూ ప్రశంసలు వచ్చాయి. అకాడమీ విద్యార్థుల ప్రతిభను గుర్తించిన కలెక్టర్ వేములవాడలో ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయం ఇంటీరియర్ డెకరేషన్ బాధ్యతలు అప్పగించారు. ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులైతే.. తమ డ్రెస్‌లు తామే డిజైన్ చేసుకుని.. హ్యామ్స్‌టెక్ విశ్వవిద్యాలయంలో క్యాట్‌వాక్ చేశారు. రేపటి ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలేది వీళ్లే. ఫొటోగ్రఫీ ముఖచిత్రాన్ని మార్చేది వీళ్లే. పికాసోలకు సవాలు విసిరేదీ వీళ్లే.

### సర్కారు ప్రోత్సాహం

ఫ్యాషన్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్.. అన్నిటిలోనూ మా విద్యార్థులు ఆణిముత్యాలే. ఏ వర్క్‌షాప్‌కు వెళ్లినా తమదైన ముద్ర వేస్తున్నారు. ఏ పోటీలో పాల్గొన్నా ఏదో ఒక బహుమతితో తిరిగొస్తున్నారు. ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తున్నది.

# సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు..



వినూత్న ఆవిష్కరణ చేసిన గుంటూరు అమ్మాయి రోగం భయంకరమైంది. వైద్యం ఖరీదైంది. రోగ నిర్ధారణ పరీక్షలు ఇబ్బందికరమైనవి. అసలు రోగమే రాకుండా, దవాఖానలో కాలుపెట్టాల్సిన అవసరమే లేకుండా హాయిగా బతకాలంటే ఒకటే మార్గం. తరచూ రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం. సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు.. వినూత్న ఆవిష్కరణ చేసిన గుంటూరు అమ్మాయిరోగం భయంకరమైంది. వైద్యం ఖరీదైంది. రోగ నిర్ధారణ పరీక్షలు ఇబ్బందికరమైనవి. అసలు రోగమే రాకుండా, దవాఖానలో కాలుపెట్టాల్సిన అవసరమే లేకుండా హాయిగా బతకాలంటే ఒకటే మార్గం. తరచూ రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం. ఆ ప్రయత్నంలో ఆర్క రీసెర్చ్ సంస్థ వ్యవస్థాపకురాలు గాయత్రి తిరుగులేని ఆవిష్కరణలు చేశారు.

%కొన్నిసార్లు గాయాలు స్ఫూర్తినిస్తాయి.

చేదు అనుభవాలు దిశానిర్దేశం చేస్తాయి. గాయత్రి ఇంట్లో మెడిసిన్ చదివిన వారు ఉన్నారు. కానీ, ఎవరూ ఆమె తండ్రి అనారోగ్యాన్ని తొలిదశలో గుర్తించలేకపోయారు. ఆయన మరణాన్ని ఆపలేకపోయారు. శాశ్వతంగా దూరమైపోయిన నాన్న జ్ఞాపకాలే.. ఆమెను కొత్త ప్రపంచం వైపు అడుగులు వేయించాయి. తనకు సంబంధం లేని రంగంవైపు పరుగులు పెట్టించాయి. రోగం వచ్చాక వైద్యం చేయడం కంటే.. రాకుండా జాగ్రత్త పడటంతోపాటు, రాబోయే ప్రమాదాన్ని ముందుగా గుర్తించే విప్లవాత్మక సాంకేతికతను రూపొందించే దిశగా ప్రోత్సహించాయి.

ఓ సర్జన్ సాయంతో తన డేటా అనలిస్ట్ అనుభవాన్ని జోడించి సూది గుచ్చకుండానే డయాబెటిస్, గుండె వ్యాధుల తీవ్రతను పసిగట్టే టెక్నాలజీని ఆవిష్కరించారు గాయత్రి.కంపెనీని స్థాపించిన నాలుగేండ్లలోనే ముంబై, బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు వ్యాపారాన్ని విస్తరించారు. ఇప్పటివరకు పన్నెండు వేల మందిని పరీక్షించారు. భవిష్యత్తులో రాబోయే టైప్-2 డయాబెటిస్, హృద్రోగాలకు సంబంధించి.. 90 శాతం కచ్చితమైన అంచనాతో హెల్త్ ప్రొఫైల్ అందిస్తూ హెల్త్ కేర్ రంగం మీద తనదైన ముద్ర వేస్తున్నారు.. ఆర్క రీసెర్చ్ సంస్థ వ్యవస్థాపకురాలు గాయత్రి. ఆ జ్ఞాపకాలను, అనుభవాలు ఆమె పంచుకుంటున్నారిలా.. "గుంటూరు స్వస్థలమే అయినా.. హైదరాబాద్, బెంగళూరుతో ఎంతో అనుబంధం ఉంది. అమ్మ నిర్మల, నాన్న బ్రహ్మాచారి.. ఇద్దరూ ఉపాధ్యాయులే. ఇంజినీరింగ్ తర్వాత అమెరికాలో ఎంబీఏ చేశాను. ఆ తర్వాత కొన్ని బహుళజాతి సంస్థలకు డేటా అనలిస్ట్‌గా వ్యవహరించాను. ఇండియాకు తిరిగొచ్చాక డిజిటెంట్ కన్సల్టెన్సీ ప్రారంభించాను. సరిగ్గా అప్పుడే.. అప్పటికే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నాన్న బ్రెయిన్ స్ట్రోక్‌తో దూరమయ్యారు. ఆ కుదుపు నన్ను హెల్త్ కేర్ రంగం వైపు అడుగులు వేసేలా చేసింది. ఆర్క రీసెర్చ్ సెంటర్ ప్రారంభానికి నాంది పలికింది.

### రోగాల తీవ్రతను పసిగట్టేలా..

డయాబెటిస్, గుండె వ్యాధులు చాపకింద నీరులా విస్తరిస్తాయి. ప్రాణాలను కబళిస్తాయి. అలాంటి రుగ్మతలను గుర్తించాలంటే ప్రీ-డయాగ్నొసిస్ అవసరం. భవిష్యత్తులో రాబోయే రోగాలను ముందుగానే పసిగట్టే మార్గాలను వెతుకుతున్న తరుణంలో.. బయో మెడికల్ ఇంజినీరింగ్ నిపుణులు జయంతి రాసిన ఓ ఆర్టికల్ నా ఆశలకు ఊపిరి పోసింది. తక్షణమే ఆమెను సంప్రదించాను. సానుకూలంగా స్పందించారు. ఆలోచనలను పంచుకున్నారు. తనవంతు సహకారం అందించారు. డేటా అనాలసిస్‌లో నా అనుభవాన్ని జోడించి.. ఏఐ (కృత్రిమ మేధ) సైంటిస్ట్ సమీర్‌తోపాటు కొందరు మిత్రులతో కలిసి ఇంటెలిజెంట్ హెల్త్ రిస్క్ అసెస్‌మెంట్ సాఫ్ట్‌వేర్ రూపొందించాను. దీన్ని థర్మల్ కెమెరాలో ఇన్‌స్టాల్ చేసి ప్రాథమికంగా 250 మందిపై ప్రయోగం చేశాం. వాళ్లకు రక్త, అల్ట్రా సౌండ్ పరీక్షలు కూడా చేయించాం. ఆ గణాంకాలతో పోల్చినప్పుడు, 95 శాతం కచ్చితమైన ఫలితాలు వచ్చాయి. దీంతో మా ఆవిష్కరణ మీద మాకు నమ్మకం కలిగింది. జనంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాం.

### సూది గుచ్చకుండానే

చాలామంది మెడికల్ టెస్టులు అంటే రక్తం తీయడం, ఎక్స్‌రే తీసుకోవడం మాత్రమే అనుకుంటారు. దీంతో భయపడిపోతారు. మా టెక్నాలజీతో సూది గుచ్చకుండానే వైద్య పరీక్షలు చేయవచ్చు. సెకనుకు 30-35 చొప్పున, నిమిషానికి 1800-2000 ఫొటోలను తీయగల టెక్నాలజీతో.. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నరాలు, వాటిలో రక్తప్రసరణ వేగం, థర్మల్ స్క్రీనింగ్‌లో వచ్చే సిగ్నల్స్ ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కనిపెట్టగలం. ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో హెల్త్ రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్‌ను నేరుగా మొబైల్ లేదా ఈమెయిల్‌కు అందిం చవచ్చు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101